'ఒక్క చాన్స్'.. అంటూ వచ్చి.. నిర్మాతను దోచేసిన యువకుడు

కేసు నమోదు చేసిన పోలీసులు

బంజారాహిల్స్, మే 3: 'సినిమాలో ఒక్క చాన్స్'.. అంటూ వచ్చిన ఓ యువకుడు నిర్మాతకు టోకరా వేసి బంగారు ఆభరణాలు, నగదుతో ఉడాయించాడు. ఈ ఘటన జూబ్లీహిల్స్ పోలీస్‌స్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది. పోలీసుల కథనం ప్రకారం.. శ్రీకృష్ణానగర్‌లో నివాసముంటున్న టంగుటూరి ఎల్లలుబాబు భావేశ్ ప్రొడక్షన్స్ పేరుతో చిత్ర నిర్మాణ సంస్థ నడిపిస్తున్నాడు. గతేడాది సాయికుమార్ ప్రధాన పాత్రధారిగా 'నాతో నేను' అనే సినిమా తీశారు. ఇటీవల కొత్త సినిమాలో నటీనటుల కోసం చూస్తున్నారు. కాగా, శ్రీకాంత్ అనే యువకుడు ఇటీవల నిర్మాత ఎల్లలు బాబు వద్దకు వచ్చి.. సినిమాల్లో చాన్స్ ఇప్పించాలని కోరాడు. రెండు మూడు సార్లు ఆఫీసుకు రావడంతో త్వరలోనే ఆడిషన్స్ పెట్టిస్తానంటూ చెప్పారు. ఇదే క్రమంలో ఈ నెల 1న ఆడిషన్స్ కోసం రావాలంటూ చెప్పడంతో నిర్మాత బాబు వద్దకు వచ్చిన శ్రీకాంత్ రెండు గంటల పాటు తనలోని నటనా కౌశల్యాన్ని ప్రదర్శించాడు. తనకు ఒక్క చాన్స్ ఇస్తే మంచి నటుడిగా ఎదుగుతానంటూ నిర్మాతను మాటల్లో పెట్టాడు. మధ్యాహ్నం దాటడంతో పక్కనే ఉన్న రెస్టారెంట్‌కు వెళ్లి భోజనం తీసుకురావాలంటూ నిర్మాత బాబుకు సూచించాడు. శ్రీకాంత్ బయటకు వెళ్లి భోజనంతో పాటు మద్యం తీసుకువచ్చాడు. అభిమానంతో మద్యం తీసుకువచ్చానంటూ మాటల్లో పెట్టి విపరీతంగా తాగించాడు. మద్యం మత్తులో నిద్రలోకి జారుకున్న ఎల్లలు బాబు మెడలో ఉన్న 10 తులాల బంగారు గొలుసు, 3 ఉంగరాలు, ఖరీదైన రాడో వాచీతో పాటు సొరుగులో ఉన్న రూ.50వేల నగదును తస్కరించి ఆఫీసు బయట గడియ పెట్టి ఉడాయించాడు. రాత్రయ్యాక నిద్రలోంచి లేచి చూసుకోగా.. తన బంగారంతో పాటు ఇతర వస్తువులు చోరీ అయినట్లు గుర్తించిన నిర్మాత బాబు తన కుమారుడికి ఫోన్ చేసి విషయాన్ని వివరించాడు. శుక్రవారం నిర్మాత బాబు కుమారుడు టంగుటూరి ప్రవీణ్ జూబ్లీహిల్స్ పోలీసులకు ఫిర్యాదు చేయగా.. ఐపీసీ 420, 380 సెక్షన్ల కింద కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. నిందితుడు శ్రీకాంత్ కోసం పోలీసులు గాలింపు చేపట్టారు.

ఎన్నికల వ్యయాన్ని నిశితంగా పరిశీలించాలి..

సిటీబ్యూరో, మే 3 (నమస్తే తెలంగాణ): అభ్యర్థుల ప్రచారంతోపాటు వారి ఎన్నికల వ్యయాన్ని క్షుణ్ణంగా పరిశీలించాలని నోడల్ అధికారులకు జిల్లా ఎన్నికల పరిశీలకులు సూచించారు. జిల్లా ఎన్నికల వ్యయ పరిశీలకులుగా వ్యవహరిస్తున్న సెంథిల్ కుమార్ (హైదరాబాద్) అమిత్ శుక్లా (సికింద్రాబాద్) శుక్రవారం జీహెచ్‌ఎంసీ ప్రధాన కార్యాలయంలోని కమాండ్ కంట్రోల్ రూమ్‌లో ఎక్స్‌పెండేచర్ మానిటరింగ్ కమిటీ, ఎంసీఎంసీ, ఎక్సైజ్, పోలీస్, ఐటీ, డీజీసీ, ఈఈఎం, తదితర నోడల్ అధికారులతో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా వారు ఆయా కమిటీల ద్వారా నిర్వహిస్తున్న విధులకు సంబంధించిన వివరాలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం మాట్లాడుతూ.. ఎన్నికల్లో నగదు, మద్యం పంపిణీపై దృష్టి సారించాలన్నారు. భారీ లావాదేవీలతో పాటు యూపీఐ చెల్లింపులను సైతం పరిశీలించాలన్నారు. పోలింగ్‌కు రెండు మూడు రోజుల ముందు ప్రలోభాలకు తెరలేపే అవకాశం ఉన్నందున అధికారులు జాగ్రత్తగా ఉండాలన్నారు. అత్యంత ఎక్కువ మద్యం విక్రయిస్తున్న షాపులను గుర్తించి చర్యలు తీసుకోవాలన్నారు. ఎలక్ట్రానిక్, ప్రింట్ మీడియాలో అనుమతులు లేని ప్రకటనలు, బల్క్ ఎస్‌ఎంఎస్‌లు, సోషల్ మీడియాలో ప్రచారాలను గుర్తించి, ఆయా అభ్యర్థుల ఖర్చులలో జమ చేయాలన్నారు.

సీ– విజిల్‌లో వచ్చిన ఫిర్యాదులను నిర్ణీత సమయంలో ఎప్పటికప్పుడు పరిష్కరించాలని సూచించారు. ఈ సమావేశంలో ఎంసీఎంసీ నోడల్ అధికారి ముర్తూజా అలీ, ఐటీ నోడల్ అధికారి నర్సింగ్ రావ్, ఎన్నికల వ్యయ పర్యవేక్షణ నోడల్ అధికారి శరత్ చంద్ర, ఎల్‌డీఎం, ఎక్సైజ్, పోలీస్, ఇన్‌కమ్ టాక్స్, సీ –విజిల్ తదితర అధికారులు పాల్గొన్నారు.

మైక్రో అబ్జర్వర్ల నియామకం..

మేడ్చల్, మే 3 (నమస్తే తెలంగాణ): మల్కాజిగిరి పార్లమెంట్ నియోజకవర్గంలో శుక్రవారం ఆన్‌లైన్ ద్వారా మైక్రో అబ్జర్వర్లను నియమించారు. వీరికి ఈ నెల 7న జేఎన్‌టీయూ కూకట్‌పల్లిలో శిక్షణ నిర్వహిస్తున్నట్టు ఎన్నికల జనరల్ పరిశీలకురాలు ప్రియాంకా శుక్లా, మేడ్చల్– మల్కాజిగిరి ఎన్నికల అధికారి, జిల్లా కలెక్టర్ గౌతమ్ తెలిపారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ విజయేందర్ రెడ్డి, డీఆర్వో హరిప్రియ, డీఈవో విజయకుమారి పాల్గొన్నారు.

సికింద్రాబాద్‌లో డీఆర్సీ సెంటర్‌ను పరిశీలిస్తున్న సీపీ శ్రీనివాస్‌రెడ్డి, కమిషనర్ రొనాల్డ్ రాస్ తదితరులు

సికింద్రాబాద్, హైదరాబాద్ పార్లమెంట్ స్థానాలు, కంటోన్మెంట్ అసెంబ్లీ ఉప ఎన్నికకు సంబంధించిన డీఆర్‌సీ కేంద్రాలు, స్ట్రాంగ్ రూమ్‌లను శుక్రవారం హైదరాబాద్ పోలీస్ కమిషనర్ కొత్తకోట శ్రీనివాస్ రెడ్డి, జిల్లా ఎన్నికల అధికారి, జీహెచ్‌ఎంసీ కమిషనర్ రొనాల్డ్ రాస్ ఇతర సంబంధిత అధికారులతో కలిసి పరిశీలించారు.

సీసీఎస్‌లో సిటీ పోలీస్ చైల్డ్ కేర్ సెంటర్

ప్రారంభించిన సీపీ కొత్తకోట శ్రీనివాస్‌రెడ్డి

సిటీబ్యూరో, మే 3 (నమస్తే తెలంగాణ): బషీర్‌బాగ్‌లోని సీసీఎస్ భవనంలో హైదరాబాద్ సిటీ పోలీస్ చైల్డ్ కేర్ సెంటర్‌ను శుక్రవారం నగర పోలీస్ కమిషనర్ కొత్తకోట శ్రీనివాస్‌రెడ్డి ప్రారంభించారు. హైదరాబాద్ సిటీ పోలీస్ విభాగంలో పనిచేసే సిబ్బంది పనివేళల్లో తమ పిల్లలను కేర్ సెంటర్‌లో ఉంచి పని చేసుకునే విధంగా ఈ ఏర్పాట్లు చేశామని సీపీ వెల్లడించారు. ఈ కేంద్రంలో పిల్లలకు అవసరమైన ఏర్పాట్లు చేశామన్నారు. ఈ కార్యక్రమంలో జీహెచ్‌ఎంసీ కమిషనర్ రొనాల్డ్ రాస్, హైదరాబాద్ జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి, నగర అదనపు సీపీ విక్రమ్ సింగ్ మాన్, జాయింట్ సీపీ సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

బీఏ, బీఎస్సీ పరీక్షా తేదీల మార్పు

ఉస్మానియా యూనివర్సిటీ, మే 3: ఉస్మానియా యూనివర్సిటీ పరిధిలోని బీఏ, బీఎస్సీ (అనలిటిక్స్) పరీక్షా తేదీలను మార్చినట్లు ఓయూ కంట్రోలర్ ఆఫ్ ది ఎగ్జామినేషన్స్ ప్రొఫెసర్ రాములు ఒక ప్రకటనలో తెలిపారు. ఈ కోర్సుల మూడు, ఐదో సెమిస్టర్ బ్యాక్‌లాగ్ పరీక్షలు ఈ నెల 16వ తేదీ నుంచి ప్రారంభిస్తున్నప్పటికీ, పరీక్షలను నిర్వహించే తేదీల్లో మార్పులు చేసినట్లు చెప్పారు. పరీక్షా తేదీల పూర్తి వివరాలను ఓయూ వెబ్‌సైట్ www.osmania.ac.inలో చూసుకోవచ్చని సూచించారు.

రూ. 21.71 కోట్ల నగదు సీజ్

సిటీబ్యూరో, మే 3 (నమస్తే తెలంగాణ): లోక్‌సభ ఎన్నికల నేపథ్యంలో ఎన్‌ఫోర్స్‌మెంట్, ఫ్లయింగ్ స్క్వాడ్ బృందాలు గ్రేటర్ వ్యాప్తంగా విస్తృతంగా తనిఖీలు నిర్వహిస్తున్నాయి. ఇందులో భాగంగా ఎన్నికల కోడ్ వచ్చినప్పటి నుంచి ఇప్పటి వరకు రూ.21.71కోట్ల నగదును ఎన్‌ఫోర్స్‌మెంట్ వింగ్ సీజ్ చేసినట్లు జిల్లా ఎన్నికల అధికారి, జీహెచ్‌ఎంసీ కమిషనర్ రొనాల్డ్‌రాస్ తెలిపారు. రూ.16.66 కోట్ల విలువజేసే ఇతర వస్తువులు, 26,516.565 లీటర్ల అక్రమ మద్యాన్ని పట్టుకున్నట్లు చెప్పారు. 270 మందిపై కేసులు నమోదు చేసి, 267 మందిని అరెస్ట్ చేసినట్లు కమిషనర్ తెలిపారు. ఎన్నికలకు సంబంధించిన నగదు, ఇతర వస్తువులపై 572 ఫిర్యాదులు రాగా, వాటిని పరిష్కరించారని, 369 మందిపై ఎఫ్ఐఆర్‌లు కూడా నమోదు చేసినట్లు పేర్కొన్నారు. తాజాగా, గడిచిన 24 గంటల వ్యవధిలో రూ.10.31 లక్షల నగదు, రూ.2.84 కోట్ల విలువైన వస్తువులను పట్టుకొని సీజ్ చేసినట్లు చెప్పారు.

ఈవీఎం కమిషనింగ్‌పై అవగాహనను ఏర్పర్చుకోవాలి

శిక్షణ కార్యక్రమంలో రొనాల్డ్ రాస్

సిటీబ్యూరో, మే 3, (నమస్తే తెలంగాణ) : ఎన్నికల ప్రక్రియలో అతి కీలకమైన ఈవీఎం కమిషనింగ్ పట్ల సంబంధిత అధికారులు పరిపూర్ణమైన అవగాహనను ఏర్పర్చుకోవాలని జిల్లా ఎన్నికల అధికారి, జీహెచ్‌ఎంసీ కమిషనర్ రొనాల్డ్‌రాస్ సూచించారు. శుక్రవారం బంజారాహిల్స్‌లోని బంజారా భవన్‌లో సెక్టోరల్ అధికారులు, ఇంజినీర్లు, ఏఆర్‌ఓలకు ఈవీఎం కమిషనింగ్‌పై శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈవీఎం కమిషనింగ్ ఏ విధంగా చేయాలన్న ప్రక్రియపై పవర్ పాయింట్ ప్రజంటేషన్ ద్వారా వివరిస్తూ అవగాహన కల్పించారు. అనంతరం సంబంధిత అధికారులు సుమారు 500 మందికి ఈవీఎం కమిషనింగ్‌పై హ్యాండ్ ఆన్ శిక్షణ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్, ఆర్వో అనుదీప్ దురిశెట్టి, ఆర్వో హేమంత్ కేశవ్ పాటిల్, జిల్లా ఎలక్షన్స్ ట్రైనింగ్ అధికారి, అడిషనల్ కమిషనర్ సునంద తదితరులు పాల్గొన్నారు.

85 ఏండ్లు పైబడిన వారికి.. హోం ఓటింగ్ వెసులుబాటు

సిటీబ్యూరో, మే 3(నమస్తే తెలంగాణ): పార్లమెంట్ ఎన్నికల నేపథ్యంలో 85 ఏండ్లు పైబడిన పీడబ్ల్యూడీ, కొవిడ్ –19 వ్యాధికి గురైన వారికి భారత ఎన్నికల కమిషన్ ఇంటి వద్ద నుంచే ఓటు వేసేందుకు వెసులుబాటు కల్పించింది. ఈ నేపథ్యంలో హైదరాబాద్, సికింద్రాబాద్ పార్లమెంట్ నియోజకవర్గంలో హోం ఓటింగ్ చేపట్టారు. హైదరాబాద్ పరిధిలో 121 మందికి హోం ఓటింగ్ కల్పించగా.. అందులో 112 మంది హోం ఓటింగ్ వినియోగించుకోనున్నారు. సికింద్రాబాద్ పార్లమెంట్‌లో 385 మంది హోం ఓటింగ్ వినియోగించుకోనుండగా, కంటోన్మెంట్ ఉప ఎన్నికలో 65 మంది హోం ఓటింగ్ వినియోగించుకోనున్నారని అధికారులు తెలిపారు. హోం ఓటింగ్ ఈ నెల 8 వరకు నిర్వహించనున్నారు.

తలపై ఇనుపరాడ్‌తో కొట్టి.. హత్య

శేరిలింగంపల్లి, మే 3: తలపై ఇనుపరాడ్‌తో కొట్టి ఓ వ్యక్తిని దారుణంగా హత్య చేసిన ఘటన రాయదుర్గం పోలీస్‌స్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది. పోలీసుల కథనం ప్రకారం.. కొండాపూర్ వైట్‌ఫీల్డ్ కాలనీలో నివాసముండే శ్రీనివాస్(54) తన కుమారుడు కేశవ్ వినయ్‌తో కలిసి గచ్చిబౌలి అంజయ్యనగర్‌లో సీఎస్ డిలైట్ ఇన్ పేరుతో హోటల్ నిర్వహిస్తున్నాడు. హోటల్ వెనుకాల ఉన్న ఓ ఇంట్లో గదిని అద్దెకు తీసుకొని, ఆ గదిని స్టోర్‌రూమ్‌గా వాడుతున్నాడు. ఈ స్టోర్‌రూమ్‌కు వెళ్లే దారి విషయంలో పక్కనే ఉంటున్న ఇంటి యజమాని మహేందర్ (35)తో గతేడాది శ్రీనివాస్‌కు గొడవ జరిగింది. ఈ విషయమై బస్తీ పెద్దల మధ్య పంచాయితీ పెట్టగా.. మహేందర్ తీరును బస్తీ పెద్దలు తప్పు పట్టారు. దీంతో స్థానికుల ముందు తన పరువు పోయిందని భావించిన మహేందర్.. శ్రీనివాస్‌పై కక్ష పెంచుకున్నాడు. ఈ క్రమంలో గురువారం సాయంత్రం శ్రీనివాస్ తన హోటల్‌ని సోఫాలో కూర్చుని ఉండగా, కుమారుడు కేశవ్ కౌంటర్ వద్ద ఉన్నాడు. చేతిలో ఇనుప రాడ్‌తో అక్కడికి వచ్చిన మహేందర్ ఒక్కసారిగా శ్రీనివాస్‌పై తీవ్రస్థాయిలో దాడికి పాల్పడ్డాడు. శ్రీనివాస్ కుమారుడు కేశవ్‌తో పాటు హోటల్ సిబ్బంది మహేందర్‌ను అడ్డుకుని, తీవ్రగాయాలకు గురైన శ్రీనివాస్‌ను గచ్చిబౌలిలోని ఓ ప్రైవేట్ దవాఖానకు తరలించారు. హాస్పిటల్‌లో చికిత్స పొందుతూ రాత్రి 12 గంటల సమయంలో మృతి చెందాడు. సమాచారం అందుకున్న రాయదుర్గం పోలీసులు కేసు నమోదుచేసి, మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం హాస్పిటల్‌కు తరలించారు.

తెలుగువర్సిటీలో మే 10 నుంచి.. ఫిల్మ్ యాక్టింగ్ శిక్షణా తరగతులు

తెలుగు యూనివర్సిటీ, మే 3: పొట్టి శ్రీరాములు తెలుగు విశ్వవిద్యాలయం రంగస్థల కళల శాఖ వేసవి సెలవుల్లో నిర్వహించే ఫిల్మ్ యాక్టింగ్ శిక్షణా తరగతులకు నటన పట్ల ఆసక్తి గల ఔత్సాహికుల నుంచి దరఖాస్తులను స్వీకరిస్తున్నట్లు వర్సిటీ రిజిస్ట్రార్ ఆచార్య భట్టు రమేశ్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ శిక్షణలో చేరాలనుకునే వారు పదో తరగతి పూర్తి చేసి ఉండాలన్నారు. మే 10వ తేదీ నుంచి శిక్షణా తరగతులు ప్రారంభిస్తున్నట్లు తెలిపారు. కోర్సు ఫీజు రూ.5వేలు చెల్లించాలని సూచించారు. 30 రోజుల శిక్షణ అనంతరం అభ్యర్థులకు సర్టిఫికెట్ ఇవ్వడం జరుగుతుందని, వివరాలకు 9346461733 నంబర్‌లో సంప్రదించాలని పేర్కొన్నారు.

ఆన్‌లైన్‌లో బెట్టింగ్ దందా

సబ్ బుకీతో పాటు నలుగురు ఫంటర్లు అరెస్టు

రూ. 23.85 లక్షల నగదు సీజ్

సిటీబ్యూరో, మే 3(నమస్తే తెలంగాణ): క్రికెట్ బెట్టింగ్ నిర్వహిస్తున్న ముఠాను అరెస్టు చేసిన ఎల్బీనగర్ ఎస్‌ఓటీ పోలీసులు భారీగా నగదును స్వాధీనం చేసుకున్నారు. ఎస్‌ఓటీ డీసీపీ మురళీధర్ కథనం ప్రకారం... హస్తినాపురంలోని ఆర్‌కేఆర్‌కాలనీలో ఒక ఇంటిని అడ్డాగా చేసుకున్న కొందరు గురువారం రాత్రి ఎస్‌ఆర్‌హెచ్, ఆర్‌ఆర్ మధ్య జరిగిన ఐపీఎల్ మ్యాచ్‌కు ఆన్‌లైన్‌లో బెట్టింగ్ నిర్వహిస్తున్నారు. విశ్వసనీయ సమాచారంతో ఎస్‌ఓటీ పోలీసులు ఆ ఇంటిపై దాడి చేశారు. ఇఎక్స్‌సీహెచ్.కామ్ ఆన్‌లైన్ బెట్టింగ్ సైట్‌ను ఉపయోగించి బెట్టింగ్‌లకు పాల్పడుతున్న సబ్ బుకీ తొండపల్లి కార్తిక్‌రెడ్డి, కర్మన్‌ఘాట్, చంపాపేటకు చెందిన ఫంటర్లు కాశిరెడ్డి అభిషేక్‌రెడ్డి, పోతకోట యాదగిరి, మైక రాజవర్ధన్ రెడ్డిని పట్టుకున్నారు. నాగోల్‌కు చెందిన ప్రవీణ్, ఖమ్మంకు చెందిన చైతన్య పరారయ్యారు. ప్రధాన బుకీలుగా రాజస్థాన్‌కు చెందిన మనోజ్, ఆంధ్రప్రదేశ్‌కు చెందిన సందీప్‌రెడ్డిగా ఎస్‌ఓటీ పోలీసులు గుర్తించారు. నలుగురిని అరెస్టు చేసి, వారి వద్ద నుంచి రూ. 20 లక్షల నగదు స్వాధీనం చేసుకున్నారు. బ్యాంకు ఖాతాల్లో ఉన్న రూ.3.85 లక్షల నగదును ఫ్రీజ్ చేసినట్లు డీసీపీ తెలిపారు.

హోం ఓటింగ్‌తో 118 మంది ఓటు హక్కు వినియోగం

హైదరాబాద్ రిటర్నింగ్ అధికారి అనుదీప్

సిటీబ్యూరో, మే 3 (నమస్తే తెలంగాణ): హైదరాబాద్ పార్లమెంట్ పరిధిలో హోం ఓటింగ్ ప్రక్రియలో భాగంగా 118 మంది ఓటర్లు శుక్రవారం ఓటు హక్కును వినియోగించుకున్నారు. సీనియర్ సిటిజన్స్, దివ్యాంగులకు హోం ఓటింగ్‌లో ఓటు హక్కును వినియోగించుకునే అవకాశం ఎన్నికల సంఘం కల్పించింది. ఇందులో భాగంగా 121 మంది ఓటర్లు రిజిస్టర్ చేసుకున్నారు. కాగా, శుక్రవారం 118 మంది ఓటర్లు ఓటు హక్కును వినియోగించుకున్నారంటూ హైదరాబాద్ రిటర్నింగ్ అధికారి అనుదీప్ దురిశెట్టి తెలిపారు. ఓటర్ల వద్దకు వెళ్లి వారు ఓటు హక్కు వినియోగించుకునేలా ఏర్పాట్లు చేసినట్లు తెలిపారు. మిగిలిన వారి ఓట్లు వారిని సంప్రదించి వారి వద్దకు వెళ్లి ఓటు హక్కు వినియోగించుకునే అవకాశం కల్పిస్తామని చెప్పారు.

జీహెచ్‌ఎంసీలో ఇక డిజిటల్ పేమెంట్స్

సిటీబ్యూరో, మే 3 (నమస్తే తెలంగాణ) : జీహెచ్‌ఎంసీలో ఈ–పేమెంట్స్ విధానాన్ని ప్రవేశపెట్టింది. మ్యాన్‌వల్ చెక్కుల విధానానికి స్వస్తి పలుకుతూ కమిషనర్ రొనాల్డ్‌రాస్ నిర్ణయం తీసుకున్నారు. ఈ మేరకు శుక్రవారం డిజిటల్ పేమెంట్స్ ప్రక్రియను ప్రారంభించారు. సంస్థకు సంబంధించి ఉద్యోగుల జీతాలు, పింఛన్లు, ఇతర పేమెంట్లు డిజిటల్ పేమెంట్ (ఈ–పేమెంట్స్) రూపంలోనే అందనున్నాయి. స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా సమన్వయంతో జీహెచ్‌ఎంసీ డిజిటల్ పేమెంట్స్ జరపనున్నది.

బీఈడీ స్పెషల్ ఎడ్యుకేషన్ పరీక్షా తేదీల ఖరారు

ఉస్మానియా యూనివర్సిటీ, మే 3: ఉస్మానియా యూనివర్సిటీ పరిధిలోని బీఈడీ స్పెషల్ ఎడ్యుకేషన్ పరీక్షా తేదీలను ఖరారు చేసినట్లు ఓయూ కంట్రోలర్ ఆఫ్ ది ఎగ్జామినేషన్స్ ప్రొఫెసర్ రాములు ఒక ప్రకటనలో తెలిపారు. ఈ కోర్సు రెండో సెమిస్టర్ రెగ్యులర్, బ్యాక్‌లాగ్, మూడో సెమిస్టర్ బ్యాక్‌లాగ్, ఇంప్రూవ్‌మెంట్, నాలుగో సెమిస్టర్ రెగ్యులర్, బ్యాక్‌లాగ్, ఇంప్రూవ్‌మెంట్ పరీక్షలను ఈ నెల 7వ తేదీ నుంచి నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు. పరీక్షా తేదీల పూర్తి వివరాలను ఓయూ వెబ్‌సైట్ www.osmania.ac.inలో చూసుకోవచ్చని సూచించారు.

తక్కువ ధరకు ప్లాట్లంటూ... రూ.12.35 కోట్ల మోసం

వీబీజె క్యాప్‌స్టోన్ బిల్డర్స్ సంస్థ నిర్వాహకులు అరెస్టు

సిటీబ్యూరో, మే 3 (నమస్తే తెలంగాణ): నకిలీ డాక్యుమెంట్లతో మార్కెట్ రేట్ కంటే తక్కువ ధరకే ప్లాట్లు ఇస్తామంటూ నమ్మించి కోట్లాది రూపాయలు వసూలు చేసి మోసాలకు పాల్పడిన దంపతులను సీసీఎస్ పోలీసులు అరెస్టు చేశారు. డీసీపీ శ్వేత కథనం ప్రకారం.. వీబీజె క్యాప్‌స్టోన్ బిల్డర్స్ ప్రైవేట్ లిమిటెడ్ సంస్థ నిర్వాహకులైన కందుల వెంకట ప్రసాద్ గుప్తా, ఆయన భార్య కందుల అనురాధ గుప్తా కలిసి కాప్రా పరిధిలోని లక్ష్మీనగర్ కాలనీ వెల్ఫేర్ సొసైటీలో తమ ప్లాట్లు ఉన్నాయని, వాటిని మార్కెట్ రేటు కంటే తక్కువ ధరకు విక్రయిస్తున్నామంటూ నమ్మించి, నకిలీ పత్రాలతో అగ్రిమెంట్లు, రిజిస్ట్రేషన్లు చేసి పలువురి నుంచి రూ. 12.35 కోట్ల వరకు వసూలు చేసి మోసం చేశారు. వెంకటప్రసాద్‌పై గతంలో సీసీఎస్, ఫిలింనగర్, సరూర్‌నగర్, ఏపీ సీఐడీ, రాజమహేంద్రవరం ఠాణాల్లో కేసులు ఉన్నాయి. కాగా, మార్చి నెలలో సైనిక్‌పురికి చెందిన బాధితుడు ఇచ్చిన ఫిర్యాదు మేరకు సీసీఎస్ పోలీసులు కేసు నమోదు చేసి, దర్యాప్తు చేపట్టి నిందితులైన ప్రసాద్ దంపతులను అరెస్టు చేశారు.

సికింద్రాబాద్‌లో నకిలీ డాక్టర్ అరెస్ట్

1.60 లక్షల విలువైన ఔషధాలు సీజ్

సిటీబ్యూరో, మే 3(నమస్తే తెలంగాణ): వైద్య, ఆరోగ్యశాఖ అధికారుల నిర్లక్ష్యం వల్ల నగరంలో నకిలీ వైద్యులు పుట్టగొడుగుల్లా పుట్టుకొస్తున్నారు. డ్రగ్ కంట్రోల్ అడ్మినిస్ట్రేషన్ అధికారులు గత కొన్ని రోజులుగా జరుపుతున్న దాడుల్లో ఈ నకిలీ వైద్యుల లీలలు వరుసగా బయట పడుతున్నాయి. ఈ క్రమంలోనే తాజాగా.. సికింద్రాబాద్‌లో ఒక నకిలీ ఎంబీబీఎస్ వైద్యుడిని డీసీఏ అధికారులు పట్టుకుని పోలీసులకు అప్పగించారు. డ్రగ్ కంట్రోల్ అడ్మినిస్ట్రేషన్(డీసీఏ) డైరెక్టర్ జనరల్ వి.బి.కమలాసన్ రెడ్డి కథనం ప్రకారం... పుల్లగుర్ల వెంకటేశ్వర్ రెడ్డి ఎంబీబీఎస్ వైద్యుడి అవతారమెత్తాడు. సికింద్రాబాద్‌లో 'వాయు క్లినిక్' పేరుతో ఒక క్లినిక్‌ను నిర్వహించడమే కాకుండా.. జనాలకు ఏమాత్రం అనుమానం రాకుండా నకిలీ రిజిస్ట్రేషన్ నంబర్, నకిలీ రబ్బరు స్టాంప్, నకిలీ ప్రిస్క్రిప్షన్ బుక్ వంటి వాటిని యథేచ్ఛగా వినియోగిస్తూ రోగులకు చికిత్సతో పాటు ఔషధాలను కూడా ఇస్తున్నాడు. ఈ మేరకు సమాచారం అందుకున్న డీసీఏ అధికారులు శుక్రవారం వాయు క్లినిక్‌పై దాడులు జరిపారు. ఈ దాడుల్లో సదరు వైద్యుడు ఎంబీబీఎస్ చదవలేదని, అతడు నకిలీ వైద్యుడని అధికారుల విచారణలో తేలింది. అర్హత లేకుండా రోగులకు చికిత్స చేస్తూ, వారి ప్రాణాలతో చెలగాటమాడుతున్న నకిలీ వైద్యుడైన వెంకటేశ్వర్ రెడ్డిపై డీసీఏ అధికారులు తుకారామ్‌గేట్ పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఈ మేరకు నకిలీ డాక్టర్‌పై 419, 420 సెక్షన్‌ల కింద ఎఫ్ఐఆర్ నమోదు చేశారు. నిందితుడి వద్ద నుంచి రూ.1.60లక్షల విలువజేసే 44 రకాల ఔషధాలను స్వాధీనం చేసుకున్నారు.

హాస్టల్‌లో విద్యార్థి ఆత్మహత్య

మలక్‌పేట, మే 3: అనుమానాస్పద స్థితిలో ఓ విద్యార్థి హాస్టల్ గదిలో ఉరేసుకొని ఆత్మహత్యకు పాల్పడిన ఘటన మలక్‌పేట పీఎస్ పరిధిలో జరిగింది. పోలీసులు, హాస్టల్ విద్యార్థుల కథనం ప్రకారం.. వరంగల్ జిల్లాకు చెందిన యాకయ్య(19) సీతాఫల్‌మండిలోని ప్రభుత్వ కళాశాలలో డిగ్రీ మొదటి సంవత్సరం చదువుతూ.. మలక్‌పేట ఏబీ కాలనీలోని సైదాబాద్ ఎస్సీ బాయ్స్ హాస్టల్‌లో ఉంటున్నాడు. శుక్రవారం కళాశాలకు వెళ్లి వచ్చిన యాకయ్య సాయంత్రం 6 గంటల సమయంలో వసతి గృహంలో ఖాళీగా ఉన్న చిన్న గదిలోకి వెళ్లి ఫోన్‌లో చాటింగ్ చేయడం చూసిన తోటి విద్యార్థులు పెద్దగా పట్టించుకోలేదు. కొద్ది సేపటి తర్వాత గదిలో పెట్టిన చార్జర్‌ను తీసుకునేందుకు మరో విద్యార్థి వెళ్లగా.. తలుపులు మూసి గడియ పెట్టి ఉంది. తలుపును తట్టగా లోపలి నుంచి ఎలాంటి స్పందన రాలేదు. బలవంతంగా తలుపులు తీసి చూడగా.. యాకయ్య టవల్‌తో సీలింగ్‌కు వేలాడుతూ కనిపించాడు. దీంతో భయాందోళనకు గురైన తోటి విద్యార్థులు వెంటనే కత్తెరతో టవల్‌ను కత్తిరించి.. కిందకు దింపి విషయాన్ని హాస్టల్ వార్డెన్‌కు, పోలీసులకు, విద్యార్థి కుటుంబ సభ్యులకు చెప్పారు. వెంటనే అక్కడికి చేరుకున్న పోలీసులు విద్యార్థులు ఇచ్చిన సమాచారం మేరకు కేసు నమోదు చేసుకొని, మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ఉస్మానియా మార్చురీకి తరలించారు.

విద్యార్థి కుటుంబాన్ని..

విద్యార్థి కుటుంబాన్ని ఆదుకోవాలని, రూ.20లక్షల ఎక్స్‌గ్రేషియా, కుటుంబంలో ఒకరికి ఉద్యోగం, డబుల్ బెడ్రూం ఇల్లు ఇవ్వాలని, బలవన్మరణంపై పూర్తిస్థాయి విచారణ జరిపి, బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని సోషలిస్టు విద్యార్థి సంఘం అధ్యక్షుడు నక్క వెంకటేశ్, మాదిగ రాజకీయ పోరాట సమితి వ్యవస్థాపక అధ్యక్షుడు చిట్టుపాక ప్రభాకర్ డిమాండ్ చేశారు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

GOLD FINANCE
★మీ బంగారం బ్యాంకుల్లోగానీ, మార్వాడీ షాప్స్, ఏ ఇతర ఫైనాన్స్‌లలో ఉన్నా, మా డబ్బుతో విడిపించి మార్కెట్ ధరకు కొనబడును. Ph: 9100329739. NT-328121

PACKERS & MOVERS

★Sri Sai Packers & Movers Local and all over India, Resonable Price. Head Office Nacharam: 27176927, Ameerpet: 9866379391, DSNR: 9666993927, KKP: 9949513929, MP: 9848263927, ECIL: 9666983927. NT-328125

PEST CONTROL

★చెదలు, బొద్దింకలు నివారణ: న్యూ కన్‌స్ట్రక్షన్ ట్రీట్‌మెంట్ 10 సంవత్సరాల గ్యారెంటీ మరియు శానిటైజర్ స్ప్రే కొరకు సంప్ర: 9392468282, 8333030227. NT-327882

★ARG పెస్ట్ కంట్రోల్, సర్వీస్, చెదలు 2BHK 2,000/-, 3BHK 2,500/-, బొద్దింకలు జెల్ 599/- చీమలు, ఎలుకలు, నల్లులు, బల్లులు, న్యూ కన్‌స్ట్రక్షన్ 10 yrs. వారెంటీ. Ph: 9912808736. NT-328116

OLD AGE HOME

★వృద్ధులు & భార్యాభర్తలు A/C & N/C అటాచ్డ్ బాత్‌రూమ్, మేడిపల్లి/ ఉప్పల్, వృద్ధులు, బెడ్ పేషెంట్లు, ECIL, చీర్యాల్ 'X' రోడ్, భోజన వసతి మరియు 24/7 మెడికల్ సర్వీస్. ఫోన్: 7981467036, 9391039990, 9515474083. NT-311886

TOURS & TRAVELS

★మహదేవ టూర్స్: 26/5 చార్‌ధాం, 11/6 నేపాల్ ముక్తినాథ్, 7/7 నవాదేవి అమరనాథ్, 10/7 వైష్ణవి అమరనాథ్ @ 9908844377 NT-311998

★29/4, 5/5 రామేశ్వరం, అరుణాచలం 22యా|| *18/5. 8 జ్యోతి||, 4 ద్వారకలు, సముద్రంలో శివ లింగాలు. *26/6 కాశీ, అయోధ్య 12 రో|| *7/9 కాశీ, నేపాల్, ముక్తినాథ్ *25/1/2025 గిరిజాదేవి, కలకత్తా, గంగాసాగర్, గౌహతి కామాఖ్య. భాస్కరరావు 9848486847. NT-327893

PLOT FOR SALE

★శ్రీశైలం హైవేలో 12 ఎకరాలు DTCP లేఅవుట్ LP No. వచ్చింది మార్కెటింగ్‌కు ఇవ్వబడును. అడ్వాన్స్ రూ||లు కంపల్సరీ ఉంటుంది. 9177619716. NT-328320

PLOT FOR SALE
★బీబీనగర్ to అనంతారం, కీసర & ECIL 100 ఫీట్ రోడ్‌కు LRSతో రెసిడెన్షియల్ ప్లాట్లు నియర్ AIIMS & RRR గ|| కే|| 4,500/- మాత్రమే. స్వా||రి||: 9032677876. NT-320389

★HMDA /RERA Approved plots, Bangalore HW, Near Kothur, Gated Comn Devp, Spot Reg. Bank Loans Available, 167 Sq.yrd onwards, Rs. 17,999/- Sq.yrd. contact : 9347534046 NT-339494

FARM PLOTS FOR SALE
★GBR గ్రూప్ వారి అద్భుతమైన ఆఫర్: కే|| 6,999/- VIJ హైవే రామోజి ఫిలింసిటీ దగ్గరలో L.B.నగర్ నుండి 28 కి.మీ.లో సైట్ కలదు. గే||ఆ||డె|| విత్ ఫ్రూట్స్ ప్లాంటేషన్ (17 రకాలు). Ph: 9989032598. NT-319748

HOUSE FOR SALE

★65 SQR. G+2+ Pent House Rental Income-22000/-, E/F, 100% vasthu, Rs 45L, with Municipal permission, Venkanna Hills, Kaman, Chinthal, Jeedimetla. Cell: 9246506857 NT-327701

★New Maruthi Nagar, Dr. A.S. Rao Nagar, ECIL, House for Sale in 323 sq. yds, East Face, 25' Feet Road, @ 2 Cr. Ph: 9959151595 NT-328136

★KUNTLOOR, GVR Colony, Beside Central Nursery, N/F, 2 BHK Inde House sale, all amenities. 30 Feet Road. 100 % Vastu. 70 Lakhs Negot : 8688813460 NT-327703

HOUSE FOR SALE OR RENT
★Independent House for Sale and Rent with All Eminities at Banjara Hills. Contact: 9000755155, 7013188948. NT-327876

WANTED

★ప్రముఖ రియల్ ఎస్టేట్ కంపెనీ ఉప్పల్ నందు మార్కెటింగ్ చేయుటకు టీమ్ లీడర్స్ / ఎగ్జిక్యూటివ్స్ / టెలికాలర్స్ అర్జెంటుగా కావలెను. మంచి కమీషన్ & ఇన్సెంటివ్స్ కలవు. 7702282121 / 9966411131. NT-328117

★డ్రైవర్ అవసరం! హైదరాబాద్‌లో ఎవరెస్ట్ ఫ్లీట్ CNG కార్ డ్రైవ్ చేయండి మరియు నెలకు Rs. 25,000* సంపాదించండి !! +91 9324912075 కి కాల్ చేయండి NT-016

WANTED
★ప్రముఖ 2 వీలర్ ఫైనాన్స్ సంస్థ పద్మపూజిత ఫైనాన్స్ & వీల్స్ మార్ట్‌లో పనిచేయుటకు ఇంటర్/ ITI/ డిప్లొమా/ డిగ్రీ చదువుకున్న యువకులకు ఉద్యోగాలు, జీతం: (14 వేలు–17,500/–) పెర్ఫామెన్స్, ఇన్సెంటివ్స్, నాన్ లోకల్స్ కోసం వసతి, బోనస్, మెడికల్ ఇన్సూరెన్స్ కలదు, సేల్స్ బ్రాంచ్ మేనేజర్–(M), సేల్స్ ఎగ్జిక్యూటివ్స్–(M), సేల్స్ కౌంటర్ క్యాషియర్–(M), కలెక్షన్ లైన్ ఎగ్జిక్యూటివ్స్–(M), వయస్సు 20–35 సం||లు, నియామక స్థానాలు: నాగోల్, LB నగర్, వనస్థలిపురం, కూకట్‌పల్లి, సూర్యాపేట, పద్మపూజిత ఆటో ఫైనాన్స్ మొదటి అంతస్తు, శ్రీ అమర లింగేశ్వర టవర్స్, యాక్సిస్ బ్యాంక్ పైన, LB నగర్, హైదరాబాద్ @ 9505237237, 8977939475. NT-311850

అర్జెంటుగా కావలెను
★RTC లో పనిచేయుటకు ITI Motor, Diesel Machanics, Electricians and సెక్యూరిటీ గార్డ్స్ కావలెను (వసతి సౌకర్యం కలదు) Ph: 040-66366664, 9246663777, 9392663777. NT-311994

CHANGE OF NAME
★"I PAWAR RAVEENA W/o KALEEMUDDIN SIDDIQUI D/o INDRA KARAN SINGH, residing at H.No. 16-1- 24/420, Sai Sarojana Complex, Saidabad colony, Hyderabad- 500059, have changed my name and shall hereafter be known as "MARYAM FATIMA SIDDIQUI" NT-334254

★"I, PAWAR RAVEENA D/o INDRA KARAN SINGH W/o KALEEMUDDIN SIDDIQUI, residing at H.No 16-1-24/420, Sai Sarojana Complex, Saidabad colony, Hyderabad- 500059, do hereby solemnly affirm and declare that I have embraced ISLAM and renounced HINDUISM with effect from 10.01.2019. NT-334254

★I, Swathi Bobbala D/o. Koppula Venkat Reddy R/o. 1-7-125/11/1/4/2, Vidya Nagar, Suryapet, Telangana-508213 have changed my name to Koppula Swathi for all purposes. NT-10880

★I, Ramadevi Krishnarao Singupati W/o. Vijayendra Panuganti R/o Block 10, Flat No 2102, My Home Avatar, Narsingi Service Road, Puppalaguda, Hyderabad, 500089 have changed my name to Rama Singupati. NT-34395

★I, S.L.SHOBA NAIDU (old name) W/o J.Prabhu kumar R/o Bhudevi nagar, Secbad after marriage i changed my name to P.LAKSHMI SHOBA (new name) vide affidavit no 38AA841097 for all purpose in future. NT-1520

CHANGE OF NAME
★I, Nagalakshmi W/o Yelchuri Tirumala Rao R/o H.No. 3-39, Road No. 2b, SSR Nagar, Almasguda, Badangpet, Kanchanbagh, Hyderabad -500058 changed my Name as Eranki Venkata Nagalakshmi NT-340440

LOST
★I, JANAGAMA SAINATH S/o BUJENDER JANAGAMA, R/o. H.No. 2-3-150, Sahanthi Nagar, Uppal Mandal, Medchal District, Telangana. I Lost my Passport No: J-2208219 & File No: HYDW60062710. If found kindly contact me @ 9885932602 NT-328135

★I, Sumedh Nookala, R/o. H.No. 1-7-4/1, Chaitanyapuri colony, Hyderabad- 500060, have lost my Passport, Passport No S7386993. Founder please contact: 8978451227. NT-5128

★I, PALLAVI ADDAGADA, W/o. SURAPANENI RAJESH, R/o. H.No. 310-A Block, Shanthi Gardens, Nacharam, Uppal Mandal, Medchal Dist-500076,I have lost my Original Indian Passport While Shifting House. My Passport Number is: H2858029, if found pls contact: 9642999222. NT-328137

★I, Nandhyala Srinivas Rao S/o Nandhyala Suryanarayana R/o: H. No: 2-2/58, Veda vidya nagar, munganoor, Hayathnagar, Rangareddy district TS, Lost my original pass port Bearing number A3966503, While traveling from munganoor to Hayathnagar in bus any found please call 7989839827 NT-340439

గమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడ మైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్/ డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

మీకు కావలసిన సమాచారం కొరకు సులభమైన మార్గం... మన "నమస్తే తెలంగాణ" క్లాసిఫైడ్స్‌లో ప్రకటన ఇవ్వడం...

4 లైన్లకు రూ.400/- (5% GST అదనం) ప్రతి అదనపు లైనుకు రూ.75/-

పూర్తి వివరాలకు: 'నమస్తే తెలంగాణ' ప్రధాన కార్యాలయం, #8-2-603, 1/7, 8 & 9, Krishnapuram, Rd. No.10, Banjara Hills, Hyderabad-34. Cell: 9848077857

చిక్కడపల్లి, సికింద్రాబాద్ : 9182777202
మల్కాజ్‌గిరి, E.C.I.L: 9182777125
అమీర్‌పేట్, మెహిదీపట్నం : 9182777126
ఉప్పల్, తార్నాక : 9182777806
L.B.నగర్, వనస్థలిపురం : 9182777209
దిల్‌సుఖ్‌నగర్ : 9182777805
B.N.రెడ్డి నగర్, సంతోష్‌నగర్ : 9182777204
కూకట్‌పల్లి, బాలానగర్ : 9182777205